ప్రజాశక్తి

బుధవారం 20 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఎరువే..బరువై..

- ఒక్కో రకం ఎరువుపై అదనంగా రూ.100 పెరుగుదల
- జిల్లా రైతులపై రూ.4 కోట్ల అదనపు భారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లాలో ఎరువుల ధరలు పెరిగాయి. రైతుల నెత్తిన మరింత భారం పడింది. ఈ పాటికే ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలతో పాటు రబీలో సాగు చేస్తున్న పంటలపై కూడా ఈ భారం పడనుంది. ఈ ఏడాది రబీ సీజన్‌లో జిల్లాలోని 38 మండలాల పరిధిలో 3.92 లక్షల ఎకరాల్లో కంది. వరి, మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, పప్పు శనగ, ఆముదం, ఉల్లి తదితర పంటలు సాగు చేయనున్నారు. దీంతో రైతులపై ఎరువు భారం తప్పేలా లేదు. కంపెనీలు మూడు రకాల ఎరువుల ధరలను పెంచేశాయి. కర్షకులు ఎక్కువగా వాడే కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరిగాయి. ఒక్కో రకం ఎరువుపై ధర రూ.100 వరకు అదనంగా పెరిగింది. దీంతో జిల్లాలోని రైతులపై సుమారు రూ.నాలుగు కోట్ల అదనపు భారం పడనుంది.

మూడు రకాల కాంప్లెక్స్ ఎరువులు..

ప్రధానంగా మూడు రకాల కాంప్లెక్స్ ఎరువుల ధరలను కంపెనీలు పెంచాయి. వీటిలో 20-20-13, 14-35-14, 24-24-0 ఉన్నాయి. ఈ ఎరువుల్లో ఒక్కో రకంపై అదనంగా రూ.100 ధర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ విలువ పెరిగి రూపాయి విలువ పతనం కావడంతో ఆ ప్రభావం ఎరువుల తయారీకి వాడే పాస్పారిక్ ఆమ్లం, అమోనియాలాంటి ముడి సరుకులపై పడింది. అందువల్లే కొన్ని రకాల కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచామని సంబంధిత కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. గత సెప్టెంబర్ వరకు అంతర్జాతీయ మార్కెట్‌లో టన్ను పాస్పారిక్ ఆమ్లం 950 డాలర్లు పలుకగా ఇప్పుడు సుమారు 1,050 డాలర్లకు చేరింది.

యూరియా, డీఏపీలకు పోషకాలతో లింకు..

ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా ▶ 3లో

మారెళ్ల దళితవాడను కబళిస్తున్న కిడ్నీ వ్యాధి

- 20 కుటుంబాలలో ఏడుగురు బాధితులు..
- వీరిలో ముగ్గురు డయాలసిస్ రోగులు..
- కలుషిత నీటి వల్లేనని కాలనీవాసుల ఆవేదన

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని మారెళ్ల దళితవాడను కిడ్నీ వ్యాధి చుట్టుముట్టింది. ఇప్పటికే ఏడుగురు కిడ్నీ వ్యాధితో బాధపడు తున్నారు. అందులో ముగ్గురు ప్రస్తుతం డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఒకే ఇంట్లో అన్నదమ్ములు ఇద్దరికీ కిడ్నీ వ్యాధి వచ్చింది. ఓ డయాలసిస్ రోగికి లివర్ కూడా పాడైంది. ఓ యువతి పొటాషియం లోపంతో గత ఐదు సంవత్సరాల నుంచి మంచానికి పరిమితమైంది. ఈ విధంగా మారెళ్ళ దళితవాడను కిడ్నీ వ్యాధి కబళించింది.

మారెళ్ల దళితవాడలో తాగునీటి సౌకర్యం లేదు. ఈ గ్రామానికి సాగర్ నీటి పైపులైన్ ఉన్నా.. నీళ్లు మాత్రం రావు. ఎప్పుడో నెలకొకసారి అతి కష్టం మీద వదులుతారు. ఆ నీళ్లు వీరికి ఒక్కరోజుకు కూడా సరిపోవు. దళితవాడలో మొత్తం 20 కుటుంబాలు ఉండగా.. వీరిలో 50 మంది మాత్రమే ఇక్కడ నివసిస్తుంటారు. మిగతా వారు పొట్టకూటి కోసం వలసలు వెళ్లి ఎన్నికల సమయంలోనో లేదా సంక్రాంతి లాంటి పండుగ సందర్భంలోనో గ్రామానికి వస్తుంటారు. ఇక్కడ ఉన్న వారు చిన్న వయస్సులో కిడ్నీ వ్యాధి బారిన పడు తుండటం గ్రామస్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఇంకా ఎంతమంది కిడ్నీ వ్యాధి బారిన పడతారో అనే భయంతో కాలనీ వాసులున్నారు. కలుషిత నీటి వల్లే తాము కిడ్నీ వ్యాధి బారిన ▶ 3లో

కిడ్నీలు, లివర్ చెడిపోయి.. ఇబ్బందులు పడుతున్న అంద్రా మాలకొండయ్య

నగర వనాల ఏర్పాటెప్పుడో.?

- 2015లోనే బాపట్ల, చీరాలలో వనాల నిర్మాణాలకు శ్రీకారం
- 250 ఎకరాల్లో నిర్మించేందుకు శంకుస్థాపన
- ఇంకా విడుదల కావాల్సిన నిధులు రూ.1.2 కోట్లు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పట్టణ ప్రాంత ప్రజల ఆహ్లాదం కోసం వారు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రకృతిలో సేదతీరేందుకు కేంద్ర ప్రభుత్వం నగర యోజన పథకం కింద నగర వనాల ఏర్పాటుకు 2015లో శ్రీకారం చుట్టింది. పట్టణాలకు సమీపంలో వనాలను అభివృద్ధి చేసి అక్కడ చెట్లను విస్తారంగా పెంచి నడకమార్గాలు, కుటీరాలు, నీటి తటాకాలు, ఓపెన్ జిమ్‌లు, సైక్లింగ్, క్రీడా పరికరాల ఏర్పాటు చేయడం ద్వారా నిత్యం రణగొణ ధ్వనుల మధ్య ఉండే పట్టణ వాసుల మానసిక స్వాంతన కోసం నగరవనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఒక్కొక్క నగర వనానికి రూ.2 కోట్ల చొప్పున రూ.4 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు బాపట్ల-సూర్యలంక మార్గంలో 125 ఎకరాలను, చీరాల-వాడరేవు మధ్య మరో 125 ఎకరాల అటవీశాఖ భూములను నగరవనాల కోసం కేటాయించారు. 2015లో అప్పటి దేశం ప్రభుత్వ హయాంలో నగరవనాలకు శంకుస్థాపన చేశారు. మొక్కలు నాటి వనాల ఏర్పాటు పనులు ప్రారంభించారు. మొదటి విడతగా వచ్చిన నిధులతో ప్రహరీగోడ నిర్మాణాలు, అంతర్గత రహదారులు, కుటీరాలు, ప్రవేశద్వారాలు నిర్మించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కేంద్రం నుంచి వివిధ పనుల అమలు కోసం వస్తున్న నిధులన్నీ పక్కదారి పట్టిన క్రమంలో కేంద్రం నిధుల విడుదల నిలిపివేయడం జరిగింది. దీంతో జిల్లాలోని రెండు నగర వనాల పనులు అసంపూర్తిగా నిలిచి పోయాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్‌కుమార్ నగర వనాలపై దృష్టి పెట్టారు. గతంలో మంజూ రయ్యి.. వివిధ దశల్లో ఉన్న వాటితో పాటు రాష్ట్రంలోని పలు పట్టణాలకు సమీపంలో నగర వనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో బాప ట్ల, చీరాల పట్టణాల పరిధిలో నిర్మాణంలో ఉన్న నగరవనాలను పూర్తి చేసి వాటిని ప్రారంభించే చర్యలు చేపట్టాల్సి ఉంది. బాపట్ల జిల్లాగా ఏర్పడ్డాక స్థానికంగా పర్యాటక రంగ అభివృద్ధి చెందుతూ వస్తోంది. వారాంతాలు, ▶ 2లో

నగర వనాలను త్వరలోనే అందుబాటులోకి తెస్తాం..

- ఎల్.భీమయ్య, బాపట్ల జిల్లా అటవీశాఖాధికారి

బాపట్ల, చీరాల నగరవనాల నిర్మాణాలు దాదాపు పూర్తి కావచ్చాయి. పిల్లల పార్కు, వాకింగ్ ట్రాక్, కుటీరాల నిర్మాణాలు పూర్తయ్యాయి. వనం పచ్చదనంతో ఉండేలా రకరకాలపైన పూల మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకున్నాం. నగర వనం నిర్మాణంలో భాగంగా పంచవటి వనం, నవగ్రహ వనం, రాశి వనం, నక్షత్ర వనం, పంచపల్లవుల వనం, అష్ట దిక్పాలక వనం.. ఇలా పలు రకాల పేర్లతో వనాన్ని తీర్చిదిద్దే చర్యలు తీసుకున్నాం. మంచినీటి సౌకర్యం, ఇతర చిన్న చిన్న పనులు పనులు పూర్తిచేసి త్వరలోనే నగర వనాలను సందర్శకులకు అందుబాటులోకి తీసుకొస్తాం..

జిజిహెచ్‌లో తనిఖీ చేస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

జిజిహెచ్‌లో కంగారూ మదర్‌కేర్ సెంటర్

- డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు
- జిజిహెచ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాలోని బాలలకు బంగారు బాల్యాన్ని అందించే కార్యక్రమంలో భాగంగా ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 'కంగారు మదర్ కేర్' సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా తెలిపారు. మంగళవారం ఆమె ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను సందర్శించారు. దాదాపు రెండు గంటల పాటు జిజిహెచ్‌లో కలెక్టర్ తనిఖీలు నిర్వహించారు. తొలుత గైనిక్ విభాగంలోని లేబర్ రూమ్‌తో పాటు అన్ని వార్డులను పరిశీలించారు. జిజిహెచ్ సూపరింటెండెంట్, గైనిక్ హెచ్‌ఒడిలను ప్రసవాలు, క్రిటికల్ కేర్ ప్రొసీజర్‌ని అడిగి తెలుసు కున్నారు. జిజిహెచ్‌లో డ్రైనేజీ సమస్య ఉందని, దానిని పరిష్కరించామని, నేటితో సమస్య కొలిక్కి వస్తుందని అధికారులు కలె క్టర్‌కు వివరించారు. వార్డుల్లో బాత్‌రూమ్స్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అపరిశు భ్రంగా ఉన్న వార్డు హెడ్ నర్సులకు ఛార్జి మెమో ఇవ్వాలని సూపరింటెండెంట్‌ను ఆదే శించారు. అనంతరం నవ జాత శిశు కేం ద్రాన్ని, పోషకాహార కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ అందిస్తున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ న్యూ బోర్న్ మదర్‌కేర్ కార్య క్రమంలో భాగంగా ఇప్పటికే కనిగిరి సిహెచ్‌సిలో కెఎంసి పైలెట్ ప్రాజెక్టును చేప ట్టేందుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నా యన్నారు. కార్యక్రమాన్ని జిల్లాలో పలు ప్రాంతాల్లో విస్తరించే ప్రణాళికలో ▶ 2లో

జిజిహెచ్‌లో కంగారూ మదర్‌కేర్ సెంటర్

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా ప్రస్తుతం జి.జి.హెచ్.లో గైనిక్, నవ జాత శిశు కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు. తన బిడ్డకు ఎలాంటి ఇబ్బందీ కలుగకుండా సహజసిద్ధమైన పౌచ్ (సంచి)లో దాచి ప్రాణాలు కాపాడే జీవి కంగారు అని తెలిపారు. ఇదే విధానాన్ని అమలు చేయడం ద్వారా నెలలు నిండకుండా పుట్టిన శిశువులు, బరువు తక్కువగా పుట్టిన శిశువులకు ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా చూడాలన్న ఆలోచనతోనే 'కంగారు' మోడల్ ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అప్పటివరకు కడుపులో ఉండి ఈ లోకంలోకి వచ్చిన బిడ్డకీ, తల్లికీ ఇప్పుడు పరస్పరం సంబంధం ఉండేలాగా బిడ్డను తన ఛాతిపైన సాధ్యమైనంత ఎక్కువ సమయం పడుకోబెట్టుకోవాలన్నారు. తద్వారా వెచ్చదనాన్ని, ప్రేమను తల్లి పంచడం, సరైన విధానంలో పాలు పట్టడం, పోషణ, శుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించడమే కంగారు మదర్ కేర్ లక్ష్యమని ఆమె తెలిపారు. కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జమున, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ , పలు విభాగాల విభాగాధిపతులు ఉన్నారు.

నగర వనాల ఏర్పాటెప్పుడో.?

(మొదటిపేజీ తరువాయి)

సెలవుల్లో ఇతర ప్రాంతాల నుంచి సూర్యలంక, వాడరేవులకు భారీగా సందర్శకులు వస్తున్నారు. పట్టణ ప్రజలు, పర్యాటకులు సేదతీరేందుకు ఈ నగరవనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. పట్టణాలకు సమీపంలోనే ఈ వనాలు ఉన్నందున రోజూ వాకింగ్ చేసే వారికి ఇవి ఎంతగానో ఉపకరిస్తాయి. చీరాల నగర వనం మీదుగానే వాడరేవు-పిడుగురాళ్ళ జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుంది. రానున్న కాలంలో పర్యాటకుల సంఖ్య మరింతగా పెరిగి ఈ నగరవనాలు అందరికీ ఆహ్లాదాన్ని పంచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బాపట్ల, చీరాల పట్టణాల సమీపంలో 250 ఎకరాల్లో నిర్మాణాలు జరుపుకుంటున్న ఈ నగరవనాలు పూర్తి కావాలంటే ఇంకా రూ 1.20 కోట్ల నిధులు కేంద్రం నుంచి విడుదల కావాల్సి ఉంది. ప్రజాప్రతినిధులు చొరవతీసుకుని సదరు నిధులు త్వరితంగా విడుదలయ్యేలా చూడాల్సి ఉంది.

మురుగు కాలువలు తిరిగి నిర్మించాలి

ప్రజాశక్తి-పొదిలి: ఇటీవల పొదిలి నగర పంచాయితీలో ఆక్రమణల పేరుతో తొలగించిన మురుగు కాలువలను నీరు వెళ్లేలా కాలువలు నిర్మించాలని కోరుతూ బుధవారం నగర పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహిస్తున్నట్లు జయప్రదం చేయాలని సిపిఎం పొదిలి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ పి బాలనర్సయ్య ఒక ప్రకటనలో కోరారు.

భద్రతా నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-పొదిలి

వాహన చోదకులు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మర్రిపూడి ఎస్ఐ రమేష్‌బాబు అన్నారు. మంగళవారం ఆయన మర్రిపూడి మండలంలోని పలు గ్రామాల కూడలిలలో వాహనాలు తనిఖీ చేశారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయరాదన్నారు.

పబ్లిక్ నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 451/2020

మారంరెడ్డి శ్రీనివాసరెడ్డి ...... వాది

వర్సెస్

షేక్ జాకీర్ హుస్సేన్ .... ప్రతివాది

పైన తెలిపిన దావాలో మీరు ప్రతివాదిగా ఉన్నారు కాబట్టి మీరు 28-11-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరై ఆ దావాలో మీ అభ్యంతరములు తెలియజేయవలెను. లేనిపక్షంలో వాదికి అనుకూలంగాతీర్పు చేయబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: **28-11-2024**

దొడ్డా సత్యనారాయణరెడ్డి
వాది తరపు అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9133007089.

బాలికలకు మ్యూజికల్ చైర్స్ పోటీలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక హైస్కూల్‌లో బాలికలకు మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం ప్రమోద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం భారత మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఎమ్ ప్రమోద విద్యార్థినులచే గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ వారం రోజులుగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి ముగింపు వేడుకల్లో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని గ్రంథపాలకుడు సత్యనారాయణ తెలిపారు.

పబ్లిక్ నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 135/2024

బిట్వీన్...

1. తాళ్ల శివమ్మ
2. చిన్ని రామ యోగులు
3. చిన్ని చిన్న యోగయ్య
4. చిన్ని బాల రాజయ్య
5. చిన్ని బాల యోగయ్య .... వాదులు

వర్సెస్

రవగుంట దొరైస్వామి ప్రకాష్ .... ప్రతివాది

పైన తెలిపిన దావాలో మీరు ప్రతివాదిగా ఉన్నారు కాబట్టి మీరు 22-11-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరై ఆ దావాలో మీ అభ్యంతరములు తెలియజేయవలెను. లేని పక్షంలో వాదులకు అనుకూలంగా తీర్పు చేయబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: **22-11-2024**

దొడ్డా సత్యనారాయణరెడ్డి
వాది తరపు అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 913007089.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 180/2024

వడ్లమూడి శివనాగ ప్రసాదు ...... వాది

Vs

అడుసుమల్లి వెంకట నరసయ్య .....ప్రతివాది

To

అడుసుమల్లి వెంకట నరసయ్య S/o సుబ్బారావు, మేదరమెట్ల (గ్రామం), కొరిశపాడు (మండలం) (బాపట్ల జిల్లా)

పై దావాలో వాది నీ మీద ప్రాంసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేసి ఎన్ని మార్లు నోటీసు పంపించినను తీసికొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా 23-12-2024 తేది కి వేసి యున్నారు. ఆ రోజు ఉదయం 10.30 ని.లకు నీవు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు పడి నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల నీ పరోక్షమందు దావా తీర్మానించబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి
తేది :18-11-2024

కరి రామకృష్ణారావు బి,ఏ.,ఎల్.ఎల్.బి.,
వాది తరపు అడ్వకేట్, అద్దంకి
సెల్ నెం : **9849235720**

కోర్టు వారి సమనులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకి

O.S.No: 306/2021

కెనరా బ్యాంక్ కొరిశపాడు బ్రాంచ్ తరుపున మేనేజర్ గారు ....వాది

మరియు

ధూలిపాళ్ళ వెంకటేశ్వర్లు మరియు ఇద్దరు ... ప్రతివాదులు

To

<u>1వ ప్రతివాది :</u> ధూలిపాళ్ళ వెంకటేశ్వర్లు, తండ్రి సుబ్బారావు, జగర్లముడివారిపాలెంఊరు, జె.పంగులూరు మండలం, బాపట్ల జిల్లా

1వ ప్రతివాది అయిన మీపై, వాది అయిన కెనరా బ్యాంక్ కొరిశపాడు వారు తమబాకిరాబట్టుకోనుటకు, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులోO.S. No : 306/2021 దావా వేయగా, 1వ ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకోన కుండా కాలయాపన చేయుచున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయమని ఉత్తర్యులు ఇచ్చియున్నారు. కావున తేది :20-12-2024 న ఉదయం గం 10:30 ని:లకు మీరు స్వయంగా గానీ లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గానీ పైకోర్టు వారిఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కోన వలయును. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

వాయిదా తేది : 20-12-2024

అద్దంకి
తేది :19-11-2024. ఇట్లు

నాదెండ్ల దశరధరామయ్య
వాది తరుపు అడ్వకేట్
సెల్ : 9701488099

శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,ఒంగోలు

OS No : 47/2024

శ్రీ చెన్నకేశవ మరియు ఆంజనేయస్వామి వారి దేవస్థానం Rep by its E.O. Venkata Subbarao B.Nidamanuru ... వాది

వర్సెస్

ఆళ్ల శ్రీనివాసరెడ్డి ... ప్రతివాది

To

ఆళ్ల శ్రీనివాసరెడ్డి, తండ్రి పాములరెడ్డి, వయస్సు 35 సంవత్సరాలు, R/o బి.నిడమానూరు గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన దావా లో నీవు ప్రతివాదివై ఉన్నావు నీపై వాది బాకీ రాబట్టుకొనుటకు దావా వేసినారు పై నెంబరు దావాలో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ కాలయాపన చేయడం వలన శ్రీ కోర్టు వారు నీ యొక్క హాజరు నిమిత్తం తేదీ : 29-11-2024కి వాయిదా వేసి యున్నారు కావున ఆరోజు ఉదయం 10:30 కి పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరచకొనవలెను లెని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

చింతం వెంకటరామిరెడ్డి
T. శ్రీలక్ష్మి
న్యాయవాదులు, ఒంగోలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకి

O.S.No : 57/2024

కెనరా బ్యాంక్ కొరిశపాడు బ్రాంచ్ తరుపున మేనేజర్ గారు .... వాది

మరియు

జంగాల డేవిడ్ రాజు మరొకరు ......ప్రతివాదులు

To.

<u>1వ ప్రతివాది :</u> జంగాల డేవిడ్ రాజు తండ్రి చిన్నయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, గవర్నమెంట్ బి.సి.బాయ్స్ హాస్టల్, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

2వ ప్రతివాది దుడ్డు జేమ్స్ తండ్రి పెద్ద మార్క్, కుక్, గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్, కొరిశపాడు గ్రామము, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా

ప్రతివాదులైన అయిన మీపై, వాది అయిన కెనరా బ్యాంకు కొరిశపాడు వారు తమ బాకీ రాబట్టుకోనుటకు, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో O.S. No : 57 2024 దావా వేయగా, ప్రతివాదులైన అయిన మీకు అనేక పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీచేయమని ఉత్తర్యులు ఇచ్చియున్నారు. కావున తేది : 16-12-2024 న ఉదయం గం 10:30 ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారిఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకోన వలయును. లేని యడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

వాయిదా తేది : 16-12-2024

అద్దంకి ఇట్లు
తేది:19-11-2024 **నాదెండ్ల దశరధరామయ్య**
వాది తరుపుఅడ్వకేట్,అద్దంకి
సెల్ : 9701488099

కోర్టు వారి సమనులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకి

O.S.No : 447/2022

కెనరా బ్యాంక్ సంతమాగులూరు బ్రాంచ్ తరుపున మేనేజర్ గారు ....వాది

మరియు

పులిపాటి సౌరయ్య మరొకరు .....ప్రతివాదులు

To.

<u>2వ ప్రతివాది :</u> పులిపాటి జ్ఞానయ్యతండ్రి బుడ్డయ్య, డోర్ నెంబర్ 6-400, సజ్జాపురం, సంతమాగులూరు మండలం, బాపట్ల జిల్లా

2వ ప్రతివాది అయిన మీపై, వాది అయిన కెనరా బ్యాంకు సంతమాగులూరు వారు తమ బాకిరాబట్టుకోనుటకు, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో O.S. No.447/2022 దావా వేయగా, ప్రతివాదులైన అయిన మీకు అనేక పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకుసమన్లు జారీచేయమని ఉత్తర్యులు ఇచ్చియున్నారు. కావున తేది : 19-12-2024న ఉదయం గం 10:30 ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని కోర్టు వారిఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్సేపణలుఉన్న యెడల తెలియజేసుకోనవలయును. లేని యడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

అద్దంకి
తేది :19-11-2024. ఇట్లు

నాదెండ్ల దశరధరామయ్య
వాది తరుపు అడ్వకేట్
సెల్ : 9701488099

కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ.నెం.300/24

ఏ.ఎస్.నెం 63/2018

ఏదిరీలు :

కొమ్మి కొండపనాయుడు- పిటిషనర్/అప్పిలెంట్

వర్సెస్

బొట్ట వెంకట రమణమ్మ,
మరియు ఇతరులు

- రెస్పాండెంట్లు/ రెస్పాండెంట్లు

To,

R4) **అత్తుపోలు లలిత కుమారి,** W/o **ఆనంద్,** గద్దలగుంట దగ్గర, వాటర్ ట్యాంక్ ప్రక్కన, కాంగ్రెస్ ఆఫీస్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

R5) **ఇనకొల్లువెంకటసురేష్,** S/o లేట్ **వెంకట కృష్ణయ్య,** D.No.8-31-1,4 వ లైను, శాలివాహన స్కూలు దగ్గర, వైకుంఠపురం, కావలి, SPSR నెల్లూరు జిల్లా. అనువారికి,

ఈనెంబరున, పిటిషనరు / అప్పిలెంట్ తరుపున వారసులను చేర్పించుట కొరకు CPC Sec 151 అండ్ U/Order 22, Rule 4 ప్రకారం పిటిషన్ దాఖలు చేసుకొన్నందున మీకు నోటీసు నిమిత్తం **తే26-11-2024దికి** వాయిదా వేయబడియున్నది. కనుక ఇందు విషయమై మీకు గల ఆక్షేపణలు ఆ రోజు **పగలు 10.30 గంటలకు** పై కోర్టులో హాజరై, తెలుపుకొన వలసిందిగా కోరడమైనది. మీరు రాని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,
శ్రీదేవరపల్లి వేణు గోపాల్ రెడ్డి,
శ్రీమతి బండారు శీనమ్మ,
అడ్వకేట్స్
కావలి. SPSR నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకి

O.S.No : 261/2023

కెనరా బ్యాంక్ అద్దంకి బ్రాంచ్ తరుపున మేనేజర్ గారు ...... వాది

మరియు

మొగిలిశెట్టి వెంకట్రావు .....ప్రతివాదులు

To

1వ ప్రతివాది ముగిలిశెట్టి వెంకటరావు తండ్రి వెంకటేశ్వర్లు, డోర్ నెంబర్ 7-13, శ్రీనివాస నగర్ ఎదురు, ఒంగోలు టౌన్, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా

2 వ ప్రతివాది ముగిలిశెట్టి ధనలక్ష్మీభర్త వెంకట్రావు, డోర్ నెంబర్ 7-13, శ్రీనివాస నగర్ ఎదురు, ఒంగోలు టౌన్, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

ప్రతివాదులైన అయిన మీపై, వాది అయిన కెనరాబ్యాంక్అద్దంకి వారు తమబాకిరాబట్టుకోనుటకు, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S.No:261/2023 దావా వేయగా, ప్రతివాదులైన అయిన మీకు అనేక పర్యాయములు దావా సమన్లుపంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీచేయమని ఉత్తర్యులు ఇచ్చియున్నారు. కావున తేది : 17-12-2024న ఉదయం గం 10:30ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారిఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్సేపణలు ఉన్న యెడల తెలియజేసుకోన వలయును. లేని యడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

వాయిదా తేది : 17-12-2024

అద్దంకి
తేది : 19-11-2024. ఇట్లు

నాదెండ్ల దశరధరామయ్య
వాది తరుపుఅడ్వకేట్,అద్దంకి
సెల్ : 9701488099

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No : 41/2024

in

O.S.No : 365/2022

ఈపనగండ్ల అల్లావలి ..డి.హెచ్.ఆర్

వర్సస్

కలగొట్ల సిద్దయ్య ..జె.డి.ఆర్

టు,

<u>జె.డి.ఆర్ / రెస్పాండెంట్ చిరునామా</u>

కలగొట్ల సిద్దయ్య తండ్రి చిన్న సిద్దయ్య, వయస్సు 36 సంవత్సరాలు, దూదేకుల, వ్యాపారం, సంజీవరెడ్డి నగర్ 3వ లైను, హెచ్ డిఎఫ్ సి బ్యాంకు ఎదురుగా, గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో డి.హెచ్.ఆర్ మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ : 20-11-2024న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ :19-11-2024 ఇట్లు

శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
డి.హెచ్.ఆర్ పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం : **9393442442**

ఎరువే..బరువై..

(మొదటిపేజీ తరువాయి)

కురవడం, సాగు నీరు పుష్కలంగా ఉండటంతో రైతులు పెద్ద ఎత్తున రబీ పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. వరి, ఇతర పంటల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. సంబంధిత పంటలకు డీఏపీ, యూరియాలకు డిమాండ్ ఏర్పడింది. ఇదే అదునుగా కొన్ని ఎరువుల కంపెనీలు డీఏపీ, యూరియాకు గుళికలు, నానో యూరియా, పొటాషియం వంటి పోషకాలను లింకు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని రిటెయిల్ డీలర్లు ఆరోపిస్తున్నారు. రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా సరఫరా చేసేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఎరువు పేరు	పాత ధర	పెరిగిన ధర (రూ. లలో)
20-20-13	1200	1300
14-35-14	1700	1800
24-24-0	1700	1800

పెరిగిన ఎరువులతో వ్యవసాయం భారం

దేపావత్ కోటేశ్వర్లు నాయక్, రైతు

ఎరువుల ధరలు ఒక్కో రకంపై రూ. 100లు పెరిగాయి. దీంతో మాలాంటి సన్నకారు రైతులపైనే రూ. ఐదు వేల నుంచి రూ. ఏడు వేల వరకు అదనపు భారం పడనుంది. ఇప్పటికే వ్యవసాయ సంబంధ ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పెరిగిన ఎరువుల ధరలు మరింత భారంగా మారనున్నాయి.

ఎరువులను సరఫరా చేయాలి

వెంకటేశ్వర్లు నాయక్, రైతు, మెట్టబోడు తాండా

రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులను సబ్సిడీపై సరఫరా చేయాలి. ఖరీఫ్ సీజన్‌లో తుఫాన్‌లు అధికమై రైతులు పంటలు నష్టపోయారు. రబీ సీజన్‌లో పంటలు సాగు చేసుకునేందుకు పెట్టుబడి పెట్టే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో రైతాంగ ఇబ్బందులు గుర్తించి రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువవులు సబ్సిడీపై సరఫరా చేయాలి.

ఎరువుల ధరలను నియంత్రించాలి

దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

రైతులు వాతావరణ అననుకూల పరిస్థితుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కంపెనీలు వారి ఇష్టానుసారంగా ఎరువుల ధరలకు పెంచుతున్నాయి. రైతులపై భారం మోపుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను నియంత్రించాలి. రైతులను ఆదుకోవాలి.

ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పోలయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం తరపున జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఏండ్లూరి పోలయ్యను నియమితులయ్యాడు. ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు కోసల కోనయ్య ఎండ్లూరి పోలయ్యకు మంగళవారం నియామక పత్రం అందజేశారు. సంఘం తరఫున జిల్లాలోని ఉద్యోగుల అండగా ఉంటానని ఈ సందర్భంగా పోలయ్య తెలిపారు. తనను నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు కోనయ్య, జిల్లా అధ్యక్షుడు సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

నియామక పత్రం అందుకుంటున్న పోలయ్య

ఇందిరా గాంధీకి నివాళి

ప్రజాశక్తి -చీమకుర్తి

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా తెలిపారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా పోలీస్ స్టేషన్ సెంటర్‌లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజు. దుంపా యలమందారెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, తుమ్మల సుబ్బారావు, శివశంకర్, సాయి కృష్ణ, చిరంజీవి, రహిమాన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్లలోని స్పందన విద్యా సంస్థలల్లో సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థు లకు మంగళ వారం అవగాహన సదస్సు నిర్వహించారు. గిద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య, రాచర్ల ఎస్ఐ శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామకోటయ్య మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఈజీమనీ కోసం సైబర్ నేరగాళ్ల చేస్తున్న మోసాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించి వారు సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎస్ఐ శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్పందన విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్లసుధీర్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ రామకోటయ్య

కంభం చెరువు సందర్శన

ప్రజాశక్తి-కంభం రూరల్ : కంభం చెరువును మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాథ్ మంగళవారం సందర్శించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం కంభం చెరువును పర్యాటక కేంద్రం తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి
డాక్యుమెంట్ నెం: 4792/2001

గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, నవులూరు గ్రామం, మక్కేవారిపేట, డోర్ నెం: 4-14/1 రు వాస్తవ్యులు బిరుదుల వెంకటేశ్వర్లు గారి కుమారుడు బిరుదుల జయబాబు, వయస్సు 58 సం॥ లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్ బిరుదుల జయబాబు నకు నవులూరు మక్కేవారి పేట నందు య.0.08 సెంట్ల ఖాళీ నివేశన స్థలం కలదు. కుటుంబ అవసరాల నిమిత్తం సదరు స్థలము అమ్మజూపగా బాపట్ల లో గల నా క్లయింట్ బందువులు ఒరిజినల్ డాక్యుమెంట్ తీసుకువచ్చి చూపమనగా నా క్లయింట్ ది. 15-11-2024 వ తేదిన ఉదయం 10 గం॥ల సమయంలో మంగళగిరి నుంచి బాపట్ల వెళ్ళే బస్సు ఎక్కినాడు, నా క్లయింట్ బాపట్ల వెళ్ళి వారి యొక్క బందువులకు డాక్యుమెంట్ చూపించి తిరుగు ప్రయాణంలో ఆటో ఎక్కినాడు. ఆటో అప్పికట్ల గ్రామం వచ్చిన తరువాత బ్యాగ్ చుడగా నా క్లయింట్ యొక్క స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి. సదరు డాక్యుమెంట్ నెం 4792/2001, ది.28-08-2001న SRO మంగళగిరి నందు రిజిస్టర్ కాబడినది. సదరు డాక్యుమెంట్ కోసంఎంత వెతికినను దొరకలేదు.

షెడ్యూలు:- గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్. రిజిస్టర్ ఏరియా, మంగళగిరి మండలము, నవులూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన నవులూరు గ్రామ డి.నెం. 811-ఏ రు దాఖలా య. 3.31 సెంట్లు, పై తెలిపిన దస్తావేజు ను ద్వారా సంక్రమించిన య.0.23 సెంట్లలో నేను లోగడ ప్రార్ధన మందిరంకు వ్రాసియిచ్చిన య. 0.03 సెంట్లు పోగా మిగిలిన స్థలములో ఇప్పుడు మీరకు విక్రయించిన ఖాళీ నివేశన స్థలము హద్దులు-

తూర్పు : ఈ స్థలమునకు రేపూడి వెంకట స్వామి గారికి విక్రయించిన స్థలము కొరకు వదలబడిన 6 అడుగుల జాయింట్ నడవ అ 39 1/2 లు

దక్షిణం : ప్రార్ధన మందిరం స్థలము ఆ 30 మీరు రేపూడి వెంకట స్వామి గారు జాయింట్ గా విక్రయం పొందిన స్థలము కొంత హద్దు ఆ 80.7.5 లు.

పడమర:వెంకట రమణ గారి స్థలము హద్దు ఆ 45 లు.

ఉత్తరం : రేపూడి వెంకట స్వామి గారి ఈ రోజున మీ వలన విక్రయం పొందిన స్థలము ఆ 84 1/2 లు

యీ హద్దుల మధ్యగల చ.గ 388 లేక చ.మీ 324.36 ఖాళీ నివేశన స్థలము మాత్రమే. కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో 10 రోజులలో ఈ క్రింది అడ్రెస్సనకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను చర్యలకు మీరే బాధ్యులు

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు,B.A.,L.L.B.
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్.9394076578

మంగళగిరి,
తారీఖు:19-11-2024

CHANGE OF NAME

I, **SAYYAD RAMJHANBI,** W/o. SAYYAD NAGOOR VALI (Old Name), resident of 5-1194, Putta Bazar, Darsi, Prakasam District, Andhra Pradesh, India - 523247. have changed my Name from **SAYYAD RAMJHANBI, W/o. SAYYAD NAGOOR VALI** (Old Name) **to SAYYAD RAMIJUN, W/o. SAYYAD NAGOOR VALI** (New Name) as per affidavit dated **19-11-2024** before public Notary, Ongole.

CHANGE OF NAME

I, **SYED RAMIJUN,** W/o. SYED NAGOOR VALI (Old Name), resident of 5-1194, Putta Bazar, Darsi, Prakasam District, Andhra Pradesh, India - 523247. have changed my Name from **SYED RAMIJUN, W/o. SYED NAGOOR VALI** (Old Name) **to SAYYAD RAMIJUN, W/o. SYED NAGOOR VALI** (New Name) as per affidavit dated **19-11-2024** before public Notary, Ongole.

CHANGE OF NAME

I, **SYED NAGOOR VALI,** S/o. SAYYAD MASTAN (Old Name), resident of 5-1194, Putta Bazar, Darsi, Prakasam District Andhra Pradesh, India - 523247. have changed my Name from **SYED NAGOOR VALI, S/o. SAYYAD MASTAN** (Old Name) **to SAYYAD NAGOOR VALI, S/o. SAYYAD MASTAN** (New Name) as per affidavit dated **19-11-2024** before public Notary, Ongole.

మారెళ్ల దళితవాడను కబళిస్తున్న కిడ్నీ వ్యాధి

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నామని, సాగర్‌నీటిని నిత్యం ఇవ్వాలని కాలనీవాసులు కోరుతున్నారు.

12 సంవత్సరాల నుంచి బాధపడుతున్నా..

డయాలసిస్ రోగి సత్తెనపల్లి కోటేశ్వరరావు

12 సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నా.. రెండు సంవత్సరాల నుండి డయాలసిస్ చేయించుకుంటున్నా.. దీనికి తోడు గుండె జబ్బు కూడా తోడైంది. నెలకు రూ.7 వేలు మందుల కోసం, రూ.3 వేలు రక్త పరీక్షల కోసం కేవలం కిడ్నీ వ్యాధికి మాత్రమే ఖర్చవుతున్నాయి. గుండె జబ్బుకు అదనంగా మందులు వాడాల్సిందే.. ఈ విధంగా ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ మందులకే సరిపోతోంది. గతంలో ఆటో డ్రైవర్‌గా పనిచేశా.. ప్రస్తుతం వారానికి మూడు సార్లు డయాలసిస్ చేయించుకుంటున్నా.. నాకు మరో మనిషి తోడుగా ఉండాల్సి వస్తోంది.

ఏడేళ్లుగా డయాలసిస్ చేయించుకుంటున్నా..

పెయింటర్ గుర్రం మాలకొండయ్య

ఏడు సంవత్సరాల నాడు కాళ్ల వాపు వచ్చింది. ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోగా కిడ్నీలు పూర్తిగా చెడిపోయాయని డయాలసిస్ చేయించుకోవాలని చెప్పారు. ప్రతి నెలా మందులకు రూ.7 వేలు అవసరం. రెండు నెలలకొకసారి రూ.3 వేలు పరీక్షలకు కావాలి. డయాలసిస్ చేసే సమయంలో ఒక్కోసారి షుగర్ లెవెల్స్ పడిపోవడం, బిపి తక్కువ కావడం వల్ల కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంటుంది. ఇలాంటప్పుడు అత్యవసరంగా రూ.700 వరకు ఆదనంగా మందులు ఖర్చవుతుంది.

కిడ్నీ, లివర్ పూర్తిగా చెడిపోయాయి..

అండ్రా మాలకొండయ్య

నేను మొదట్లో కరెంటు పనిచేసేవాడిని.. స్తంభం మీద నుంచి కింద పడిన తర్వాత కరెంట్ పనిచేయలేక మేకలు మేపుకుంటూ జీవిస్తున్నా.. ఈ సందర్భంలో అనారోగ్యం పాలు కావడంతో ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోగా కిడ్నీలు చెడిపోయాయని డాక్టర్లు చెప్పారు. కిడ్నీ వ్యాధి తగ్గుతుందని తెలిసిన వాళ్లు చెబితే నాటు మందు వాడా.. వ్యాధి తగ్గకపోగా లివర్ కూడా పూర్తిగా చెడిపోయింది. నా కుమారుడు గురుకుల పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన నెలకు రూ.పది వేల జీతానికి పనిచేస్తున్నాడు.. కొడుకుకు ఉద్యోగం వుందని తనకు ఇచ్చే రూ.పది వేల పింఛన్‌ను ఇవ్వలేదు. గత సంవత్సరం నుండి డయాలసిస్ చేయించుకుంటున్నా.

సాగర్ నీరు సక్రమంగా రావడం లేదు..

బడుగు జనార్ధన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు

దళితవాడకు సాగర్‌నీరు సక్రమంగా రావడం లేదు. అందువల్లనే ఎక్కువమంది కిడ్నీ వ్యాధి మరియు రకరకాల జబ్బులతో బాధపడుతున్నారు. అధికారులు స్పందించి దళితవాడకు సాగర్‌నీటిని నిత్యం పంపించేలా చర్యలు తీసుకోవాలి. డయాలసిస్‌తో పాటు మిగతా రోగాలకు కూడా ఉచితంగా మందులు ఇవ్వాలి.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని సోమరాజు పల్లి గ్రామంలో బెల్ట్‌షాపుపై దాడులు నిర్వహించి సాదం కొండమ్మ అనే మహిళలను మంగళవారం అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి 8 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బి. మహేంద్ర తెలిపారు. అదేవిధంగా పాకల గ్రామంలో బలగాని జలయ్య వద్ద 6 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

కంభం రూరల్ :మండలపరిధిలోని తురిమెళ్ళ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్‌షాపుపై ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కొండారెడ్డి, ఒంగోలు ఎన్‌ఫోర్స్ మెంట్, మార్కాపురం టాస్క్ ఫోర్స్‌తో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకేశవుల వెంకట రంగమ్మ అనే మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుంచి 15 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా బేస్తవారిపేట మండలం పివి. పురం గ్రామంలో మేడిబోయిన చిన్న పిచ్చయ్య అనే వ్యక్తి నుంచి 8 ఫుల్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు అదే గ్రామానికి చెందిన తాటిచెర్ల రంగమ్మ అనే మహిళ వద్ద 15 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు.

QIS COLLEGE OF PHARMACY
(Approved by AICTE, PCI, New Delhi & Affliated to JNTUK, Kakinada)
Vengamukkapalem, Pondur Road, ONGOLE-523 272, Phone : 08592 – 200565
Cell : 9347310439, 9849293405, 99499 99977, website: www.qiscp.edu.in

APPGECET 2024 ADMISSIONS NOTIFICATION UNDER CATEGORY-B & SPOT ADMISSIONS IN M.PHARM & Pharma D(PB).

Applications are invited from eligible candidates for the academic year 2024-25 under category - B seats & Spot admissions in the following M.Pharm courses.

Courses	M.Pharm Pharmaceutics	M.Pharm Pharmaceutical Analysis	M.Pharm Pharmacology	Pharm D(PB)
Cat - B Vacancies	4	4	4	3
Spot Vacancies	6	9	2	7

Application forms can be downloaded from college website or collected from the college office. Filled in applications along with copies of relevant certificates and registration fee of Rs.500/- should be submitted in college office in person / online between 10A.M. to 5 P.M, on any working day on or before **21.11.2024** Selection of candidates will be made as per the guidelines of APSCHE, Andhra Pradesh. For all other details refer the college website **www.qiscet.edu.in**

Secretary & Correspondent

QIS COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (AUTONOMOUS)
(Approved by AICTE, Permanently Affiliated to JNTU, Kakinada – Accredited by NBA, NAAC A Grade – UGC Recognised)
Vengamukkapalem, Pondur Road, ONGOLE-523 272. Phone : 08592 – 281023
Cell : 92464 19542, 98492 93405, 99499 99977, website:www.qiscet.edu.in

APPGECET 2024 ADMISSIONS NOTIFICATION UNDER CATEGORY-B & SPOT ADMISSIONS IN M.TECH.

Applications are invited from eligible candidates for the academic year 2024-25 under category - B seats & Spot admissions in the following 1st M.Tech courses.

M.Tech specialisation	CSE	VLSI& ES	PE & PS	TE	SE	TRNS
Cat - B Vacancies	5	5	5	5	5	5
Spot Vacancies	6	13	13	13	12	13

Application forms can be downloaded from college website or collected from the college office. Filled in applications along with copies of relevant certificates and registration fee of Rs.500/- should be submitted in college office in person / online between 10A.M. to 5 P.M, on any working day on or before **21.11.2024** Selection of candidates will be made as per the guidelines of APSCHE, Andhra Pradesh. For all other details refer the college website **www.qiscet.edu.in**

Secretary & Correspondent

ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

రాజకీయ వేధింపులు ఆపాలి

సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

నిబంధనలకు విరుద్ధంగా వివోఏల అక్రమ తొలగింపులు ఆపాలని సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణి లాల్ డిమాండ్ చేశారు. ఐకెపి కార్యాలయం ఎదుట ఐకెపి వివోఏ యానిమేటర్స్ యూనియన్ ధర్నా నిర్వహించి, అనంతరం ఏపీఎంకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె మండలంలో అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న విఓఏలని ఇప్పటికే ఎనిమి ది మందిని నోటిమాట ద్వారా మీరు తప్పుకోమని ఐకేపీ అధికారులు ద్వారా చెప్పించి బలవంతంగా అక్రమ తొలగింపులు చేశారని తెలిపారు. తొలగించినా వారిని వెంటనే విధుల్లోకి తీసుకోని వారి కుటుంబాలని ఆదుకోవాలన్నారు. పేద మహిళలుగా డ్వాక్రా సంఘాలు నిర్వహిస్తూ విఓఏలుగా జీవనం పొందుతున్న వారిని అకారణంగా నిభందనలకు విరుద్ధంగా ఎటువంటి గ్రామాక్య సంఘలు, గ్రూపుల అనుమతి లేకుండా తొలగిస్తున్నారని విమర్శించారు. విధుల్లోకి తీసుకోకపోతే కోర్టులు ద్వారా న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె.గోపీ, కె.అశ్విరాధం, రేపల్లె మండలం ఐకెపి వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

26న కార్మిక రైతు సంఘాల ప్రదర్శన

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లా కేంద్రంలో కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న ప్రదర్శనకు జిల్లా వ్యాప్తంగా కార్మిక రైతు సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ పిలుపునిచ్చారు. ప్రదర్శన జయప్రదం చేయాలని కోరుతూ పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో కార్మిక రైతు సంఘాల ఉమ్మడి సమావేశం అనంతరం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం కార్యదర్శి టి.రామారావు, కౌలు రైతు సంఘం అధ్యక్షులు కె.సురేష్‌తో కలిసి మజుందార్ మాట్లాడుతూ రైతులు, కార్మికుల న్యాయమైన కోరికలు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సిఐటియు, రైతు, కౌలురైతు సంఘాలు, నాయకులు సిహెచ్.మణిలాల్, కే.శరత్ బాబు, కె.ఝాన్సీ, జె.శామ్యూల్ పాల్గొన్నారు.

ఎస్పీ నుంచి నగదు బహుమతి అందుకుంటున్న లక్ష్మీసాయి

వ్యాసరచన పోటీలో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-వేటపాలెం

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా బాపట్ల జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో బి.ఆర్.కె హైస్కూల్ విద్యార్థి ఎన్.లక్ష్మీసాయి రాహుల్‌కు ద్వితీయ బహుమతి సాధించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి చేతులమీదుగా రూ.3 వేల నగదు బహుమతి, ప్రశంశాపత్రం అందజేశారు.

చేనేతల సమస్యలు పరిష్కరించాలి

అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి- చీరాల

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల నియోజకవర్గంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య శాసనసభలో గళం విప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేతలు అధికంగా ఉన్న నియోజకవర్గాలలో చీరాల ఒకటన్నారు. అంతర్జాతీయ చేనేత దినోత్సవాన్ని కూడా చీరాల నియోజకవర్గంలో జరుపుకోవటం జరిగిందన్నారు. నియోజవర్గ ప్రజలకు చేనేత హ్యాండ్లూమ్ పార్క్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని అయితే ఎప్పుడు ప్రారంభిస్తామో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా గత ప్రభుత్వం నేతన్న నేస్తం పేరుతో చేనేతలను మోసం చేసిందన్నారు. చేనేతలకు 2014 నుంచి 2019 వరకు అమలు చేసిన పథకాలను తిరిగి పునరుద్ధించాలని ప్రజల కోరుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఐదు లిఫ్ట్ ఇరిగేషన్లు ఉన్నాయని రైతులు అందరికీ ఈ ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా మాత్రమే వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. మూడు జిల్లాలకు సంబంధించి ఒకే డిఈ ఉన్నారని, అలాగే బాపట్ల, ప్రకాశం జిల్లాలకు సంబంధించి ఒక్క ఏఈ మాత్రమే ఉన్నారన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్లన్నీ పూర్తిగా పాడైపోయాయని ఏదైనా సమస్యపై ఎవరు స్పందించడం లేదన్నారు. కావున ఏపీఎస్ఐడిసి కార్పొరేషన్‌ను రద్దు పరచి వ్యవసాయ అనుబంధ శాఖకు అనుసంధానం చేసి ఎత్తిపోతల పథకాల నిర్వహణ సక్రమంగా చేయాలని మంత్రి దృష్టికి శాసనసభ ద్వారా కొండయ్య తీసుకువెళ్లారు.

మురుగుశుద్ధి కేంద్రం నిర్మాణాన్ని ఆపాలి

సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి బాబూరావు

మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి - చీరాల

మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబూరావు కోరారు. చీరాల మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛంద్ర కార్పొరేషన్ నిధులతో విజిలిపేట దండుబాటలో రూ.8 కోట్లతో నిర్మించ తలపెట్టిన మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి బాబురావు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజలు నిరసన తెలియజేసి కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ ప్లాంట్ చుట్టూ 15,000 మంది దళితులు, గిరిజనులు నివాసముంటున్నారని తెలిపారు. ఇప్పటికే మురుగు పారుదల లేక నీరు నిల్వ ఉండి కలుషితం భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. దీని ద్వారా విడుదలయ్యే విష వాయువులతో స్థానిక ప్రజలకు తీవ్ర అనారోగ్యపరమైన సమస్యలు తలెత్తే ప్రమాదం వుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎల్.జయరాజు, స్థానిక కాలనీల పెద్దలు కొండ్రు కిరణ్, పులిపాటి బాబూరావు, నూనె చంద్రబాబు, కట్టా కృపావర్ధన్, నాగం శ్యాంప్రసాద్, అరే నాగేశ్వర రెడ్డి, కృష్ణరెడ్డి, రమణమూర్తి తదిరులు పాల్గొన్నారు.

సమస్యను కలెక్టర్‌కు వివరిస్తున్న బాబూరావు

ప్లాంట్ నిర్మాణం రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి

మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబురావు ఆ ప్రాంత ప్రజలతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకట మురళికి వినతి పత్రం అందజేశారు. ఈపురిపాలెం స్ట్రెయిట్ కట్ కాలవ వద్ద యానాదులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్‌కు ఎస్‌టిపి ప్లాంట్ సమస్య గురించి వివరించారు. మంచి నీటికి చెరువుకి దగ్గర్లో ఈ ప్లాంట్ నిర్మించడం వల్ల ఆ ప్రాంత ప్రజలు అనేక అనారోగ్య సమస్యలు ఎదురావుతాయన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్

ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - చీరాల

ఎస్టీల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. చీరాల మండలం ఈపురుపాలెం కాల్వకట్టపై నివాసం ఉంటున్న ఎస్టీ గృహాలను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. గిరిజన సంఘం దేవరకొండ రాము ఆధ్వర్యంలో 100 మంది ఎస్టీలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఎస్టీల అభివృద్ధికి తాను అంకిత భావంతో కృషి చేస్తానన్నారు. ఎస్టీలు నివాసముంటున్న ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ చలించిపోయారు. ప్రాథమిక అవసరాలు యుద్ధ ప్రాతిపదికన తీరుస్తామని హామీ ఇచ్చారు. కాల్వలో చేపల వేటతో అత్యంత నిరుపేదలుగా జీవనం సాగిస్తున్న వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలను వర్తింప చేస్తానని ప్రకటించారు. జాబ్ కార్డులు జారీ చేసి సమీపంలోనే ఉపాధి హామీ పనులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, తహశీల్దార్ గోపికృష్ణ, గిరిజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి-అద్దంకి

నగరేశ్వర స్వామి వారి దేవస్థానం (వేయి స్తంభాల గుడి)లో గత 23 సంవత్సరాలుగా దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. నేడు దాత కన్నెబోయిన యోగయ్య, కుంచాల హనుమంతరావు, మానికొండ శ్రీలక్ష్మి అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానంలో పాలుపంచుకోవాలంటే ఒకరోజు అన్నదానం విరాళం రూ.11,116 విరాళం ఇవ్వవచ్చన్నారు. వివరాలకు ఫోన్ నంబర్ 91105 99682 ద్వారా సంప్రదించాలన్నారు.

కులం పేరుతో దూషిస్తున్న..

యానిమేటర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

కులం పేరుతో, అసభ్యకర పదజాలంతో దూషిస్తున్న యానిమేటర్ వెంకటలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని వెల్లటూరు గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూపు మహిళలు మంగళవారం తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్‌వి రమణ, ఏపీఎం శ్రీమన్నారాయణలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంచుల కులానికి చెందిన తాము గత మూడేళ్ల క్రితం డ్వాక్రా గ్రూపు సభ్యులుగా ఏర్పడి ముందుగా మనిషికి ఐదు వేలు చొప్పున రుణాన్ని తీసుకుని చెల్లించామన్నారు. మరోమారు పదివేల రూపాయల రుణాన్ని కూడా పొంది ప్రస్తుత అవి కూడా ఎలాంటి ఆటంకం లేకుండా చెల్లిస్తున్నా మన్నారు. మూడేళ్లు గడిచినా మా గ్రూపును యానిమేటర్ ఆన్‌లైన్ చేయకుండా మాకు ప్రభుత్వం ద్వారా అందవలసిన పథకాలు అందకుండా దూరం చేసిందని ఆవేద వ్యక్తం చేశారు. గ్రూపును ఆన్‌లైన్ చేయమని పదేపదే అడుగుతుండగా ఇటీవల ఒక్క గ్రూపు సభ్యురాల నుంచి రూ.600 చొప్పున మొత్తం రూ.6 వేలు కూడా ఇచ్చామన్నారు. అంతేకాక రూ.50 వేల రుణానికి రూ.5వేలు, రూ.లక్ష రుణానికి రూ.10 వేలు చొప్పున యానిమేటర్‌కు అప్పగించామన్నారు. అయినప్పటికీ గ్రూపు ఆన్‌లైన్ చేయకుండా పదేపదే తిప్పుకుంటూ మమ్ములను మీరు తక్కువ జాతి వారు.. చెంచుల కులానికి చెందిన వాళ్ళు.. అడుక్కుతినే వాళ్ళు.. మా ఇంటికి రావద్దు.. నేను మీకు ఆన్‌లైన్ చేయను.. రుణాలను ఇప్పించను.. మీకు లోన్లు ఇప్పిస్తే ఏ విధంగా కడతారంటూ మమ్ములను దూషిస్తూ అవమాన పరుస్తుందని వారు తహశీల్దార్ ఎదుట వాపోయారు. అంతేకాకుండా మాకు అండగా మా అగ్రకులానికి చెందిన సిసి, ఏసి ఉన్నారని మమ్ములను ఎవరు ఏమి చేయలేరు అటూ ఆమె బెదిరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న డ్వాక్రా గ్రూపు సభ్యులు

ఇదిలా ఉండగా వెల్లటూరు గ్రామంలో వెంకటలక్ష్మి అనే యానిమేటర్ గ్రూపు సభ్యులను అవహేళనగా మాట్లాడడమే కాక ఎస్సీ, ఎస్టీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ ఉంటుందని పలువురు గ్రామస్తులు తెలిపారు. అగ్రకులానికి చెందిన వెంకటలక్ష్మి అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ అమలుపరిచే సంక్షేమ పథకాలను గ్రూపు సభ్యులకు చేరవేయటంలో కానీ వారికి అందించడంలో కానీ నిర్లక్ష్యం వహిస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. ఈమె ప్రవర్తనపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అంతేకాకుండా ఆమె పరిధిలో గ్రూపు సభ్యుల నుంచి కూడా అధిక మొత్తంలో వసూళ్లు చేస్తుందని గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయంపై ఏపీఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ యానిమేటర్ వెంకటలక్ష్మిపై వచ్చిన ఆరోపణలను విచారించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

మార్కాపూర్ రోడ్ రైల్వేస్టేషన్ మీదుగా...

శబరిమల యాత్రికులకు ప్రత్యేక రైలు..

ప్రజాశక్తి-మార్కాపురం

శబరిమల యాత్రకు వెళ్ళే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం మార్కాపూర్ రోడ్ రైల్వేస్టేషన్ మీదుగా మచిలీపట్నం-కొల్లాం-మచిలీపట్నం మధ్య ప్రత్యేక రైళ్లను నడపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రైలు నెంబర్ 07147 మచిలీపట్నం-కొల్లాం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు, డిసెంబర్ 23 మరియు డిసెంబర్ 30 తేదీలలో (సోమవారం) మచిలీపట్నం నుండి మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:58 గంటలకు మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్‌కు చేరుతుంది. సాయంత్రం 6 గంటలకు మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరి నంద్యాల, ఎర్రగుంట్ల, రేణిగుంట, కోయంబత్తూర్, ఎర్నాకులం టౌన్ మీదుగా ప్రయాణించి మరుసటి రోజు సాయంత్రం 06:35 గంటలకు కొట్టాయం, రాత్రి 07:27 గంటలకు చెంగనూరు, రాత్రి 09:20 గంటలకు కొల్లాం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో రైలు నెంబర్ 07148 కొల్లాం-మచిలీపట్నం ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 25, జనవరి 1వ తేదీలలో (బుధవారం) కొల్లాం నుండి తెల్లవారు జామున 02:30 గంటలకు, చెంగనూరు నుండి తెల్లవారు జామున 03:34 గంటలకు, కొట్టాయం నుండి తెల్లవారు జామున 04:05 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 05:03 గంటలకు మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్‌కు చేరుతుంది. ఉదయం 05:05 గంటలకు మార్కాపూర్ రోడ్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు మచిలీపట్నం చేరనుంది. 22 అధునాతన ఎల్‌హెచ్‌బి బోగీలతో నడిచే ఈ రైలులో, 1 ఏసి ఫస్ట్ క్లాస్-కం-ఏసి టూటైర్, 2 ఏసి టూటైర్, 3 ఏసి త్రీటైర్, 12 స్లీపర్, 2 జనరల్, 1 బ్రేక్ వ్యాన్, 1 పవర్ కార్ బోగీలు ఉండనున్నాయని డిఆర్‌యుసిసి మెంబర్ ఆర్‌కెజె మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

క్విస్‌లో ఫార్మసీ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

క్విస్ కళాశాలలో ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 18 నుంచి 23 వరకు వారోత్సావాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా రెండోరోజు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్విస్ కళాశాల నుంచి ఒంగోలు జీజీహెచ్ వరకు ఈ ర్యాలీ సాగింది. ఔషధాల వినియోగంపై రోగులకు అవగాహన కలిపించారు. కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యకల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ఫార్మా కాలేజీ విభాగాధిపతి డాక్టర్ చంద్రశేఖ, ఫార్మసీ విజిలెన్స్ విభాగాధిపతి డాక్టర్ ఝాన్సీ, క్విస్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్‌బాబు, ఫార్మకాలజీ విభాగాధిపతులు డాక్టర్ రేవతి, డాక్టర్ జాలయ్య, ధనమూర్తి, పాల్గొన్నారు.

కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లుగా గుర్తించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తమను కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లుగా గుర్తించాలని కోరుతూ మంగళవారం ఆర్డీవో కార్యాలయ ఏవో రవీంద్రారెడ్డికి గిరిజన సంక్షేమ గురుకులం ఔట్ సోర్సింగ్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ గురుకులం ఔట్ సోర్సింగ్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పీటర్ పాల్, శాంతి సాగర్, బ్రహ్మం నాయక్, శేఖర్, లక్ష్మీదేవి, భవాని, స్వాతి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న మండవ మురళీకృష్ణ

నిస్సహాయులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శివం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొల్లపూడి శ్రీహరి జన్మదినోత్సవం సందర్భంగా ఆయన సహకారంతో సంతపేటలోని శివం శరణాలయంలో నలుగురు పేదలకు ఆర్థిక సాయం అందజేశారు. పాశం హనుమాయమ్మ కంటి ఆపరేషన్‌కు, వరుణ్ జెస్సి, షేక్ శతి, గొల్ల ప్రత్యూష విద్యార్థులకు ఫీజుల నిమిత్తం రూ.40 వేలు ఇచ్చారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ నగరంలో శివం ఫౌండేషన్ స్థాపించి.. పేదల ఆకలి తీరుస్తున్న శ్రీహరిని అభినందించి.. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు దన్నారపు మస్తాన్‌రావు, సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా - డిసిసిలో ఇందిరా గాంధీ జయంతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భారతదేశ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ 107 వ జయంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఇందిరాగాంధీ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిసిసి అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం ఇందిరా గాంధీ ఇతోదికంగా కృషి చేశారన్నారు. బ్యాంకుల జాతీయకరణ చేశారని, పేదలకు, రైతులకు, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఇందిరాగాంధీ కృషి చేశారన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కాపాడటం కోసం ఇందిరా గాంధీ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టారని, ఆమె ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ ప్రతిన పూనిందని తెలిపారు. కార్యక్రమంలో సంతనూతలపాడు, దర్శి కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్తలు పాలపర్తి విజేష్ రాజ్, కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొద్దు సతీష్, పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దాసరి రవి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు సుధీర్, ఒంగోలు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గిద్యోన్, తెలగ తోటి అజయ్, బాషా, వలి, ప్రసాద్, అంకబాబు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

- వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి - ట్రాఫిక్ సిఐ పాండురంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ట్రాఫిక్ సిఐ పాండురంగారావు

ఒంగోలు నగర పౌరులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, తద్వారా ప్రమాదాల నివారణకు సహకరించాలని ట్రాఫిక్ సిఐ వై.పాండురంగారావు తెలిపారు. మంగళవారం ఆయన ఒంగోలులో ట్రాఫిక్ నిబంధనల గురించి వెల్లడించారు. స్కూల్ పిల్లలను తీసుకెళ్లే ప్రతి ఆటో డ్రైవర్ పిల్లలను పరిమితి సంఖ్యలో మాత్రమే ఎక్కించుకోవాలన్నారు. పిల్లలను డ్రైవర్లకు ఇరువైపులా కూర్చోబెట్టకూడదన్నారు. ఆటోలో వెనక వైపు వేలాడేలా కూర్చోబెట్టవద్దని సూచించారు. స్కూల్ బస్సులు కూడా పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోకూడదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్సులు ఆర్టీవో ద్వారా క్యాన్సిల్ చేయిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలలో అత్యధిక భాగం హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడపడం వల్లే జరుగుతున్నాయని, హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపే వారిపై చలానాలతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలు నగరంలో బైక్ రేస్‌లను పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. పేరెంట్స్ పిల్లలకు హై స్పీడ్ వెహికల్స్ ఇప్పించినప్పుడు వాళ్లు ఏం చేస్తున్నారోనేది కూడా గమనించుకోవాలన్నారు. పుట్‌పాత్‌లు, రోడ్డు ఆక్రమించి షాపులు పెడితే చట్టప్రకారం జరిమానా విధిస్తామన్నారు. వాహనం పేపర్లు, డిజిటల్ లైసెన్స్, పెండింగ్ చాలాన్ తదితర సేవల కోసం గూగుల్ ప్లేస్టోర్ నుంచి నెక్స్‌జన్ ఎంపరివాహన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

తాలూకా సిఐ అజయ్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాదక ద్రవ్యాల వల్ల శారీరక, మానసిక సమస్యలు వస్తాయని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తాలూకా అజయ్‌కుమార్ తెలిపారు. ఒంగోలులోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిఐ అజయ్‌కుమార్ మాట్లాడుతూ గంజాయి లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా కేసులు నమోదు చేస్తామన్నారు. ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాలు వంటివి రావని చెప్పారు. కావున మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్‌గా వ్యవహరించాలన్నారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకొని బంగారు జీవితాన్ని బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐలు పాల్గొన్నారు.

ఒంగోలులో అవగాహన కల్పిస్తున్న సిఐ అజయ్‌కుమార్

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

మార్కాపురం: సాంకేతికత ఆధారంగా జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల, నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, ఈ మోసాలపై కుటుంబసభ్యులకూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మార్కాపురం సిఐ పి.సుబ్బారావు విద్యార్థులకు సూచించారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో మంగళవారం 'సైబర్ నేరాలు నివారణా మార్గాలు' అనే అంశంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక అవగాహన సదస్సులో సుబ్బారావు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ మరొక ఎస్ఐ డాక్టర్ ఎం.రాజమోహన్‌రావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, ప్లేస్‌మెంట్ సెల్ కో ఆర్డినేటర్ కె.పవన్‌కుమార్, రీసెర్చ్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.శేషుకుమార్ పాల్గొన్నారు.

మార్కాపురంలో మాట్లాడుతున్న సిఐ సుబ్బారావు

పెద్దదోర్నాల: పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్సై మహేష్ మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఇందిరాగాంధీకి నివాళి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పెద్దదోర్నాలలోని శాఖ గ్రంథాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మ్యూజికల్ ఛైర్స్, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడబ్ల్యూఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు తులసి బాయ్, పేమచంద్, గ్రంథపాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కెనరా బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దదోర్నాల బ్రాంచ్ మేనేజర్ పాలేటి మురళీ కృష్ణ తెలిపారు. మంగళవారం బ్రాంచ్ కార్యాలయంలో ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ మాట్లాడుతూ మంచి ఉద్దేశంతో ఏ సుబ్బారావు పాయ్ కెనరా బ్యాంక్‌ను స్థాపించారని తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో ముఖ్యమైన వాణిజ్య బ్యాంకులలో కెనరా బ్యాంకు ఒకటిగా నిలిచిందన్నారు. ఈ బ్యాంకులో 1910లో మొదటగా కర్నాటక రాష్ట్రంలోని మంగుళూరులో స్థాపించారని చెప్పారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

బహుమతి అందిస్తున్న ఉప విద్యాశాఖ అధికారి జాన్

ఘనంగా 'బంగారు బాల్యం' వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా మార్కాపురం డివిజన్ పరిధిలో 'బంగారు బాల్యం' బాలోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా వ్యాసరచన, వాక్చాతుర్యం, చిత్రకళ, డ్రాయింగ్, లోగో, నినాదాలు వంటి పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని పలువురు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప విద్యాధికారి సామ్యూల్ జాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడారు. విద్యార్థినీ, విద్యార్థులకు విధి విధానాలు వివరించారు. మొత్తం ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఒక్కొక్క విభాగం నుంచి ముగ్గురిని విజేతలుగా ప్రకటించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు బి.రాందాస్ నాయక్, టి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఎ.శ్యామ్ సుధాకర్, ఎన్. వెంకటేశ్వర్లు, కె.గౌతంబాబు, ఒద్దుల రవిశేఖర్ రెడ్డి, షేక్.అమీర్ భాష, షేక్.మునీర్ బాష, ఆర్.శ్రీరంగాచారి, ఎస్.భాస్కర్‌రెడ్డి, ఏ.ప్రభాకర్ రెడ్డి, ఓ.వెంకటవీరారెడ్డి, జి.లక్ష్మీరమేష్‌బాబు, బి.రత్నరాజు, వి.సత్రు నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్రపుశాలలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని తమ్మడపల్లి, గుర్రపుశాల గ్రామాలలోని గ్రామ రైతు సేవాకేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతులతో కలిసి సాగు చేస్తున్న కంది, మినుము, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కెవి శేషారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి పి ఆదిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్ మాల్యాద్రి రెడ్డి, డి ధనేశ్వర నాయక్, వ్యవసాయ శాఖ సిబ్బంది షేక్ మస్తాన్ వలి, యం మణి కుమార్, రైతులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండలంలోని చిన్నదోర్నాల, జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సాగులో ఉన్న మినుము, కంది, జొన్న పంటలను పరిశీలించారు. రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో చైతన్య కుమార్, వివిఏ రాజేంద్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న అనగాని శివ ప్రసాద్

అయ్యప్ప స్వాముల ఇరుముడి

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వ్యక్తిగత సహాయకులు యార్లగడ్డ ధర్మతేజ శబరిమల యాత్రకు సందర్భంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇసుకపల్లి శివాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, తాత ఏడుకొండలు పాల్గొన్నారు. ఈ మేరకు 41 రోజులు కఠోర దీక్షాతో పూజలు నిర్వహించి శబరిమల యాత్రకి బయల్దేరిన స్వాములకు అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు తోడుగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.

ఆయాలను సన్మానిస్తున్న దృశ్యం

ఆయాలకు సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మజ మాట్లాడుతూ టాయిలెట్స్ వినియోగంపై అవగహన కల్పించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎఇ పి.రమేష్‌బాబు, ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.పద్మజ, పాఠశాల చైర్మన్ విజయలక్ష్మి, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ చిమటా సుధాకరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల పూర్వ వైభవానికి కృషి

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-బాపట్ల

గ్రంథాలయాల్లో పుస్తకాలను ఎందరో నిరుపేద విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించారని ఏబీవీ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు యడ్ల సత్యవతి అన్నారు. మంగళవారం బాపట్ల శాఖా గ్రంథాలయం లో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రధానంగా విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయాల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. పోటీలకు బధిరుల ఆశ్రమ పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు జి.వెంకటేశ్వరరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అంగలకుదురు శివాజీ గణేషన్, వెంకట్, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కొల్లూరు: కొల్లూరు శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం బాలబాలికలకు హ్యాండ్ వాష్, మహిళా సాధికార వ్యవస్థను గురించి వివరించారు. విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సిబ్బంది ఏ.సువార్త, పి.శ్రీనివాసరావు, జి.రవికుమార్, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగింపు రోజున వివిధ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం ఉంటుందని విద్యార్థులు తప్పక హాజరు కావాలని గ్రంథాలయ అధికారి తెలిపారు.

భట్టిప్రోలు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం తెలుగు భాష గొప్పదనం, మహిళా దినోత్సవంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే బాజీ బాబా పాల్గొని తెలుగు భాష గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే మహిళలు చైతన్యవంతంతో ముందుకు సాగటానికి విద్యను అభ్యసించాల్సి ఉందన్నారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సామాజిక స్పృహ సాధ్యమన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయంలో లభించే వివిధ రకాల పుస్తకాలను అభ్యసిస్తే పరిపూర్ణవంతమైన జ్ఞానాన్ని సంపాదించవచ్చునని సూచించారు. అనంతరం తెలుగు పద్యాలు చెప్పటంపై విద్యార్థులకు పోటీ నిర్వహించారు. సుమారు 47 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కలపాల సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యాయులు అనిఫ్ ఆలీ తదితరులు ఉన్నారు.

కొల్లూరులో ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

అద్దంకి: గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమంలో ఆరో రోజు మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్, మరియు రంగవల్లి పోటీలు గ్రంథపాలకులు సుగుణరావ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం ప్రభుత్వ బాలికల పాఠశాలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మనం త్రిమూర్తులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి చేతుల మీదుగా బహుమతులు విద్యార్థులకు అందించారు. ఉత్తమ గ్రంథపాలకులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గౌరవించిన అద్దంకి గ్రంథపాలకులు సిహెచ్ సుగుణ రావుని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు తాళ్లూరి బాబురావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమేష్, మంద జోసెఫ్, గడ్డం సుబ్బారావు, రాజు మాస్టర్, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆర్‌టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి

ప్రజాశక్తి-అద్దంకి

ఆర్టీసీలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అద్దంకి డిపో కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కార్యదర్శి పి.తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీలో గత మూడు నెలలుగా కార్మికులకు చెల్లించాల్సిన అవుట్ అలవెన్సులు, డే అవుట్ అలవెన్సులు చెల్లించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అధికారులకు రావాల్సిన అలవెన్సులను యథాప్రకారం చెల్లిస్తున్నారు కానీ కార్మికులకు రావలసిన అలవెన్సులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. నిత్యం పెరుగుతున్న ధరలతో కార్మికులు సతమతమవుతున్నారని తెలిపారు. 2024 డిఏలు విడుదల చేయాలన్నారు. 1/2019 సర్క్యులర్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎస్‌బిటి, ఎస్ఆర్‌బిఎస్ బకాయిలను, 2017 పేస్కేల్ ఎరియర్స్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురి అవుతున్నారని తెలిపారు. కార్మికులకు రావ లసిన అలవెన్సులు, బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కె డివిజన్, ఏసిహెచ్ అంజయ్య, బిసిహెచ్ శేఖర్, కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

పనులు చేపట్టని కాంట్రాక్టర్లను తొలగించాలి

ఆర్అండ్‌బి అధికారులతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి సమీక్ష

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

గుంతల రహిత కార్యక్రమంలో రహదారుల మరమ్మతు పనులను దక్కించుకొని పనులు చేపట్టని కాంట్రాక్టర్లను వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంతల రహిత కార్యక్రమం అమలు తీరుపై ఆర్అండ్‌బి అధికారులతో జిల్లా కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. గుంతలు లేని రహదారులపై ప్రజలు సాఫీగా ప్రయాణం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని కలెక్టర్ తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేయాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తే కుదరదన్నారు. ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ పనులు చేపట్టకపోవడం ఏమిటని జిల్లా కలెక్టర్ నిలదీశారు. బాపట్ల జిల్లాలో 337 కి.మీ పొడవైన రహదారులపై 67 పనులను గుర్తించినట్లు తెలిపారు. ఇందుకోసం రూ.17.23 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం 12 పనులే ప్రారంభం కావడంపై కలెక్టర్ అసంతృప్తి చేశారు. మరికొన్ని పనులు టెండర్ దశ దాటి గుత్తేదారులకు పనులు అప్పగించినప్పటికీ ప్రారంభం కాలేదన్నారు. టెండర్లు దక్కించుకుని పనులు మొదలు పెట్టకపోతే నోటీసులు జారీ చేయాలన్నారు. నోటీసుల జారీ చేసి తొలగించాలని ఆదేశించారు. బాపట్ల-గుంటూరు రాష్ట్రీయ రహదారిని జాతీయ రహదారిగా మార్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. అద్దంకి-సంతమాగులూరు రహదారి పనులకు టెండర్లు పిలిచినప్పటికీ గుత్తేదారులు ముందుకు రాకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ గీతారాణి, డిఈ అరుణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

పొలంలో పసికందు

పత్తేపురం సమీపంలో జొన్న పొలంలో వదిలేసిన వైనం

108లో ఒంగోలు రిమ్స్‌కు తరలింపు

ప్రజాశక్తి- సంతమాగులూరు

మానవత్వాన్ని మంట కలిపే ఘటన మండలంలోని పత్తేపురం గ్రామ సమీపంలోని జొన్న పొలంలో చోటు చేసుకుంది. ఒక గుర్తు తెలియని మహిళ అప్పుడే ప్రసవించి తన పేగు బంధంతో పుట్టిన పసిపాపను జొన్న పొలంలో వదిలివేసి వెళ్ళింది. మంగళవారం మధ్యాహ్న సమయంలో సంతమాగులూరు, బల్లికురవ రహదారికి పక్కన ఉన్న గ్రామానికి చెందిన గంధం కృష్ణకు సంబంధించిన జొన్న పొలంలో ఘటన జరిగింది. ఆ సమయంలో అటుగా పొలానికి వెలుతున్న మహిళకు జొన్న పొలంలో పసిపిల్ల ఏడుపు వినిపించింది. ముందుగా ఏదో జంతువు అరుపు అనుకుంది. ఇంకొంచెం ముందుకు వెళ్లిన తర్వాత అదే ఏడుపు వినపడటంతో ఏంటో చూద్దామని ఆ మహిళ వెళ్లి చూడగా రక్తం గడ్డ కట్టి పేగు వేలాడుతున్న పసిపాపను చూసింది. ఆమె వెంటనే గ్రామంలో ఉన్న వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చింది. హుటాహుటిన వచ్చిన వైద్యులు పసికందును సంతమాగు లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అప్పటికే మూగబోయిన ఆ పసికందును క్లీనింగ్ చేసి ప్రాణవాయువు అందించారు. పాప వెంటనే తేరుకుంది. వైద్య సిబ్బంది ఐసిడిఎస్ సీడీపీవో డి.సుధకు పాపను అందజేశారు. వారు అక్కడి నుంచి 108 వాహనం ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

జొన్నపొలంలో దొరికిన పాప

108లో పసికందును తరలిస్తున్న సిబ్బంది

ఇరిగేషన్ సమస్యలపై మంత్రి నిమ్మలకు వినతి

ప్రజాశక్తి - చీరాల

ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడును చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మంగళవారం అసెంబ్లీ సమావేశం అనంతరం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ డ్రైనేజీ, పరిపాలన శాఖ బిల్డింగ్ కొరకు, పలు అభివృద్ధి పనులు ఆయనతో చర్చించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

ప్రజాశక్తి - చీరాల

చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చొరవతో చీరాల నగరకు చెందిన కుక్కల అయ్యప్పరెడ్డి కుమారుడు భవ్యష్ రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 లక్షలు మంజూరు చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ సీఎంఓ ఆఫీస్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ అందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితు కుటుంబ సభ్యులు తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే, సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి
7
బుధవారం 20 నవంబరు 2024

లక్ష్య సాధనకు ప్రణాళికతో సాగాలి

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఎంచుకున్న లక్ష్యాల సాధనకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి విద్యార్థులకు సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పోలీస్ సిబ్బందికి, వివిధ కళాశాలు, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నగదు బహుమతులను, ధ్రువపత్రాలు అందచేశారు.

పోలీస్ సిబ్బందిలో బాపట్ల ఐటీ కోర్ విభాగంలో మహిళా కానిస్టేబుళ్లు ఐ.కీర్తి, సిహెచ్ గాస్పెల్, ఎమ్.నాగతులసిలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. పాఠశాల, కళాశాల విభాగంలో వేమూరు మండలం పెరవలిలోని సిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని బండారు ధను శ్రీ ప్రథమ బహుమతి, చీరాల, కొత్తపేటలోని బి.ఆర్.కె హైస్కూల్ విద్యార్థి ఎన్.లక్ష్మిసాయి రాహుల్ ద్వితీయ బహుమతి, మార్టూరులోని శ్రీ శ్రీనివాస హైస్కూల్ విద్యార్థిని పి.సాయి కీర్తి తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయన్నారు. ఇలాంటి అంశాలపై పోటీలు నిర్వహించడం వలన యువతకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకునే చైతన్యం వారిలో పెంపొందుతుందన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతూ ప్రతి విషయాన్నీ విశ్లేషణాత్మకంగా ఆలోచించడం అలవరుచుకోవాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకొని మంచి గుర్తింపు పొంది సమాజానికి, తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తేవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ ఆపార్ నమోదు చేయాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఆపార్ నమోదు చేయాలని కర్లపాలెం ఎంపీడీవో అద్దురి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కర్లపాలెం మండలం పేరలి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆపార్ సెంటర్‌ను ఎంపీడీవో అద్దురి శ్రీనివాసరావు, ఎంఈవో మనోరంజని సందర్శించారు. అక్కడ జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పేరలి, యాజలి, గణపవరం గ్రామాలలోని హైస్కూల్‌లో ఆపార్ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. విద్యార్థులు అందరూ ఆపార్ నమోదు చేసుకోవాలన్నారు. వీరితో పాటు మండలంలోని జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డులు లేని ఎస్టీ కుటుంబాల వారికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాల మేరకు ఉచితంగా ఆధార్ నమోదు చేయాలని ఆపార్ సెంటర్‌లను ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

స్కూలు కాంప్లెక్స్ సమావేశం

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు కాంప్లెక్స్ ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాలు మంగళవారం జరిగాయి. తెలుగు కాంప్లెక్స్‌కు 39 మంది ఉపాధ్యాయులు హాజరు కాగా ప్రాథమిక పాఠశాల కాంప్లెక్స్‌కు 35 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, కాంప్లెక్స్ చైర్మన్ కొప్పోలు రమాదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు టీచర్స్ రిసోర్స్ బుక్కు వినియోగాన్ని గురించి తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రెటరీ వడ్లమూడి లక్ష్మీకాంతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామ పాలనపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె: విద్యార్థులు గ్రామ పంచాయతీల పాలనపై అవగాహన కలిగి ఉండాలని మోర్లవారిపాలెం సర్పంచి యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్ అన్నారు. పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ పాఠశాల విద్యార్థులు మంగళవారం మోర్లవారిపాలెం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సర్పంచ్ లక్ష్మీ సోమశేఖర్ ముచ్చటించారు. గ్రామ పాలనకు సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మౌంట్‌ఫోర్ట్ పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వేగంగా ఎంపీడీవో కార్యాలయ మరమ్మతులు

ప్రజాశక్తి- పంగులూరు: పంగులూరు మండల పరిషత్ కార్యాలయ మరమ్మతు పనులను వేగవంతం చేసినట్లు ఎంపీడీవో కె.స్వరూప రాణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, మండల పరిషత్ కార్యాలయ భవనంలో కొన్ని మరమ్మతులు చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. గత కొద్ది కాలంగా పైన ఉన్న వాటర్ ట్యాంకు లీకయి, నీళ్ళు కారుతుందని దాన్ని పగల గొట్టి కొత్తగా మరో వాటర్ ట్యాంకును నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎలక్ట్రిసిటీ వర్కు, టైల్స్, హాలులో గ్రానైట్, భవనం పైన రేకులు వేస్తున్నట్లు చెప్పారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - చీరాల : కారంచేడులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 14 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్వర్ణ, ఆదిపూడి, కేశరపాడు గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు.

శనగ పంటలో విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ

మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డి

విత్తన శుద్ధి ప్రక్రియను వివరిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - పంగులూరు

శనగ పంటలో విత్తన శుద్ధి చేయడం ద్వారా విత్తనం ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రయోగాత్మకంగా విత్తన శుద్ధి చేసి రైతులకు అవగాహన కల్పించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం తూర్పు కొప్పెరపాడు, తూర్పు తక్కెళ్ళపాడు గ్రామాల్లో రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో సాంకేతిక పద్ధతుల అవలంబించడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అధిక ఫల సాయం సాధించి, ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది సునీత, ఏఈఓ ప్రభాకర్ రావు, గ్రామ నాయకులు పూనాటి రామాంజనేయులు, శ్రీనివాసరావు, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

కర్లపాలెం: కర్లపాలెం మండల పరిధిలోని యాజలి, దుండివారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ పంట నమోదు చేయించుకున్న రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు గోపి, సునీత, రైతులు పాల్గొన్నారు.

అద్దంకి: రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. గోవాడ మరియు చినకొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడారు. మండలంలోని ధర్మవరం, శంఖవరప్పాడు, మోదేపల్లి, మణికేశ్వరం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వరి రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి బాబు, పుట్టా సాంబశివరావు, మాకినేని ఏడుకొండలు, ధూళిపాళ్ల రామ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడి: మండలంలోని జాగార్లమూడి, పడమట పెద్దివారిపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.మేరమ్మ రైతులకు మిరపలో వచ్చే పంటలో కనిపించే ఎండు తెగులు, కాయ కుళ్ళు తెగుళ్ల నివారణ గురించి వివరించారు. వాటి నివారణకు ట్రైకో డెర్మతో విత్తన శుద్ధి చేసి కాపర్ ఆక్సీ క్లోరైడు పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మధుప్రియ, వ్యవసాయ సహాయకుడు వినయ్ దత్త, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

అమృతలూరు: రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు దొరికే విక్రయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉయ్యూరు లోకేశ్వరి సూచించారు. మండలంలోని కూచిపూడి ఎడవూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులు హార్వెస్టర్ ద్వారా పంటను కోసిన ధాన్యాన్ని ఆమె పరిశీలించారు. రబీ సీజన్‌కు రైతులు సాగుచేసే మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న వంటి విత్తనాలపై రైతులకు ఆమె తగిన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో టి.శ్రీకాంత్, వ్యవసాయ సహాయకులు తిరుపతయ్య, తదితరులు ఉన్నారు.

కొల్లూరు: మండలంలోని అనంతవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఆర్.వెంకటేశ్వరావు మాట్లాడుతూ రైతులు తమ పంటలను తొందరపడి దళారులకు తక్కువ రేటుకు అమ్ముకోవద్దన్నారు. వద్దని ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు.



కుర్చీలు అందజేసిన దాతలు

భవిత సెంటర్‌కు కుర్చీలు అందజేత

ప్రజాశక్తి-సంతమాగులూరు

భవిత సెంటర్‌లోని దివ్యాంగులకు దాతలు సమకూరుస్తున్న వస్తువులను చక్కగా ఉపయోగించుకోవాలని ఎంపీపీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.అనురాధ సూచించారు. మంగళవారం భవిత కేంద్రంలో జరిగిన ఫిజియోథెరపీ కార్యక్రమంలో ఆమె పాల్గొని దాత ఊటుకూరి నవీన్ సుభాన్ సమకూర్చిన ఏడు కుర్చీలు, మూడు సాపలను ఆమె భవిత సెంటర్‌లోని ఫిజియోథెరపిస్ట్ ఎం.ఇందిరా ప్రియదర్శినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు జి.ఫిలిప్ రెడ్డి, బి.చంద్రశేఖర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బిర్స ముండాకు నివాళులర్పిస్తున్న దృశ్యం

'బిర్స ముండా'కు ఘన నివాళి

ప్రజాశక్తి-అద్దంకి

ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యువకిశోరం బిర్స ముండా అని మండల విద్యాశాఖ అధికారి గంగాధర్ అన్నారు. మంగళవారం స్థానిక కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి, ఇతర ఉపాధ్యాయులు బిర్సముండాకు ఘనంగా నివాళులర్పించారు. జీవిత విశేషాలు గురించి చర్చించారు. 1875 నవంబర్ 15న ఉవీ హాల్ రాంచి నందు జన్మించారని, ఈయన భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర సమరయోధుడని తెలిపారు. బ్రిటిష్ కాలంలో జరిగిన ఉద్యమానికి సారథ్యం వహించారన్నారు. 22 సంవత్సరాలలోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించాడని, ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యువ కిషోరమని కొనియాడారు. చదువుకుంటూనే పాశ్చాత్య దేశాల చరిత్ర, ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని ఆకలింపు చేసుకున్నాడన్నాడని తెలిపారు. ముండా 1900 సంవత్సరం జూన్ 9న మరణించారన్నారని తెలిపారు.

బిర్స ముండాకు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

ప్రజాశక్తి-అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ముఖ మండపము నిర్మానానికి చిమ్మిరిబండ గ్రామానికి చెందిన తాళ్లూరి సాంబశివరావు రూ.1,01,116 విరాళంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మధుమంచి తిమ్మనాయుడుకి చెక్కు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో సందిరెడ్డి శ్రీనివాసరావు, పావులూరి బాపయ్య, బాచిన స్వాములు, గుర్రం శ్రీనివాసరావు, మలాది శ్రీనివాసరావు, గుళ్ళపల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, మాదాల సాంబశివరావు, గోనుగుంట్ల రవికుమార్ పాల్గొన్నారు. వీరికి దేవస్థానం అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పలికారు.

వారం రోజుల సమయం ఇవ్వండి

- రూరల్ సిఐ శ్రీకాంత్‌కు వర్మ లాయర్ వినతి
- విచారణకు హాజరుకాని సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ

సిఐ శ్రీకాంత్‌కు విన్నవిస్తున్న వర్మ లాయర్

ప్రజాశక్తి-ఒంగోలు, మద్దిపాడు

రామ్‌గోపాల్‌వర్మ విచారణకు హాజరయ్యేందుకు వారం రోజులు సమయం ఇవ్వాలని వర్మ తరపు లాయర్ ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్‌కు మంగళవారం విన్నవించారు. మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన సోషల్ మీడియా కేసులో ప్రముఖ సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ మంగళవారంనాడు విచారణకు హాజరుకాలేదు. ఒంగోలు రూరల్ రూరల్ సీఐ శ్రీకాంత్ ఎదుట ఆయన విచారణకు హాజరుకావాల్సి ఉండగా ఆయన తరపున లాయర్ వచ్చారు. వారం రోజులు అనుమతి ఇవ్వాలని సిఐ శ్రీకాంత్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వర్మ తరపు లాయర్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వ్యూహం సినిమా ప్రమోషన్‌లో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఫిర్యాదుతో గత నెల 10న మద్దిపాడు పోలీస్‌స్టేషన్లో రాంగోపాల్‌వర్మపై కేసు నమోదైందన్నారు. ఆ కేసులో భాగంగా కొద్దిరోజుల కిందట మద్దిపాడు పోలీసులు విచారణకు హాజరుకావాలని రాంగోపాల్ వర్మకు నోటీసులు ఇచ్చారని, ఆయనకు ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా విచారణకు హాజరు కాలేకపోతున్నాడని, అందుకు వారం రోజులు గడువు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం వర్మ అరెస్టుపై ఉత్కంఠ కొనసాగుతోంది.

సాంప్రదాయ క్రీడలలో రాణించాలి

- ఏకెయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు
- మహిళల ఐసిటి కబడ్డీ పోటీలు ప్రారంభం

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారిణులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నేటి కంప్యూటర్ యుగంలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు చదువు తోబాటు సాంప్రదాయ క్రీడలు ఎంతో అవసరమని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తెలిపారు. ఏకెయు ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన మహిళల ఐసిటి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అంతర కళాశాలల మహిళల కబడ్డీ టోర్నమెంట్ పోటీలను యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ రావు, ఏకెయు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ లతో కలిసి బి హరిబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో 8 కళాశాలలకు చెందిన 24 మంది క్రీడాకారులు హాజరయ్యారు. మంగళవారం ఈ పోటీలు హెూరా హెూరీ గా సాగాయి. ఫైనల్ పోటీలు ముగిసిన తర్వాత ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున తొలిసారిగా ఐయుటి పోటీలలో పాల్గొనే 12 మంది మహిళా కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసి వారికి యూనివర్శిటీ తరుపున ఆడేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ సందర్భంగా ఏకెయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ క్రీడలలో మహిళలు కూడా ఆసక్తిని కనబరచాలన్నారు. మహిళా క్రీడాకారులు వారికి ఆసక్తి ఉన్న క్రీడలలో పాల్గొనడంతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం కలిగిస్తాయన్నారు. ఉన్నత స్థాయి చదువుల కోసం కషి చేస్తున్న విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో అడ్మిషన్లు లభిస్తాయన్నారు. ఏకెయు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ ఆటల పోటీల ద్వారా ఐకమత్యం, క్రీడా స్ఫూర్తి తోబాటు జాతీయ సమైక్యత, సమగ్రత లక్షణాలు ప్రతి ఒక్కరి లోనూ పెంపొందుతాయన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ మాట్లాడుతూ .ఆటల పోటీలలో గెలుపోటములు సహజమేనని, ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని ఆటల్లో పాల్గొనాలని సూచించారు. మహిళా కబడ్డీ పోటీలను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ ప్రొఫెసర్ జి. సోమ శేఖర తో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు, యూనివర్శిటీ కళాశాల విద్యార్థులు తిలకించారు.

సైనికుల బైక్ ర్యాలీ ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కార్గిల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు, మద్రాస్ ఇంజనీర్ గ్రూప్ 244 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రకాశం భవనంలో సైనికుల బైక్ ర్యాలీని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రారంభించారు. మద్రాస్ ఇంజినీర్ గ్రూపుకు చెందిన సైనికులు చేపట్టిన ఈ బైక్ ర్యాలీ కొత్తపట్నం బస్టాండ్ ఫ్లైఓవర్ నుంచి కలెక్టరేట్ వరకు సాగింది. సైనికులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం మీకోసం సమావేశ మందిరంలో మద్రాస్ ఇంజినీర్ గ్రూపు సైనికులు జిల్లాలోని సైనికులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న కొంత మంది మాజీ సైనికులకు జ్ఞాపికలను బహుకరించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మద్రాస్ ఇంజనీర్ గ్రూప్ వారి సేవలను కొనియాడుతూ ఇటీవల వయనాడు లో వారి సాహసాలను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారిని ఎం. రజని కుమారి, మాజీ సైనిక సంఘం తరుపున నెప్పల్లి నాగేశ్వరరావు, శ్రీరామమూర్తి, మాజీ సైనికులు, వితంతువులు, ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరివ్వాలి

- అందుకోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి.. - కలెక్టర్ వెంకట మురళి

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి అధికారులు మిషన్ మోడ్ లో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మార్గ నిర్దేశం చేశారు. డిస్ట్రిక్ట్ వాటర్ శానిటేషన్ మిషన్ (బి డబ్ల్యు ఎస్ ఎం) జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కమిటీకి కన్వీనర్ గా ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ వ్యవహరించగా మరో 14 శాఖల జిల్లా అధికారులు కమిటీలో సభ్యులుగా ఉన్నట్లు కలెక్టర్ ప్రకటించారు. కొళాయి కనెక్షన్ లతో స్వచ్ఛమైన నీటిని ప్రతి ఇంటికి అందించడమే లక్ష్యమన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కమిటీదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించడం, వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం పకడ్బందీగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కమిటీపై ఉందని కలెక్టర్ తెలిపారు. అభివద్ధి చెందిన దేశాలలో మాదిరిగా బాపట్ల జిల్లాను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. బాపట్ల జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 3.64 లక్షల గహాలు ఉండగా, 1.48 లక్షల గహాలకు కొళాయిలు బిగించినట్లు తెలిపారు. మిగిలిన 2.16 లక్షల గహాలకు కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. ప్రతి ఇంటికి 55 లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. జలజీవన్ మిషన్ కింద జిల్లాకు మంజూరైన పనులలో పెండింగ్ పనులు 994 చేపట్టడానికి అనుమతి పొందాల్సి ఉందన్నారు. రూ.587 కోట్ల నిధులతో పనులు ప్రారంభించడానికి ప్రభుత్వం నుంచి తిరిగి అనుమతి పొందేలా నివేదించాలన్నారు. బాపట్ల జిల్లాలో 960 అవాస ప్రాంతాలుండగా అందులో 369 పిడబ్ల్యూఎస్ పథకాలు, 25 సిపి డబ్ల్యు ఎస్ పథకాలు, 5,083 చేతి పంపులు మనుగడలో ఉన్నాయన్నారు. సిపిడబ్ల్యూ పథకాల నిర్వహణ, మరమ్మతులకు రూ.6.9 కోట్లు నిధులు కావాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు కలెక్టర్ ప్రకటించారు. జిల్లా పరిషత్ నిధులతో పనులు చేపట్టాలన్నారు. చీరాల, వేటపాలెం మండలాలలో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.160 కోట్ల నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలన్నారు. జలజీవన్ మిషన్ కింద పెండింగ్ పనులన్నీ మంజూరు కొరకు ప్రభుత్వానికి నివేదించాలని తీర్మానించినట్లు తెలిపారు.

వ్యక్తిగత, సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలలో అధికారులు లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్ 5 నుంచి 9వ తేదీ వరకు పరిశుభ్రమైన మరుగుదొడ్లను గుర్తించి నిర్వహణ, పర్యవేక్షణపై అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. మరుగు కాల్వల వ్యవస్థ సమర్థంగా నిర్వహించేలా చూడడం కమిటీ ముఖ్య ఉద్దేశం అన్నారు. పాఠశాలలలో మరుగుదొడ్లు లేకపోతే తక్షణమే నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు, వైద్యశాలలలో సామాజిక మరుగుదొడ్లు లేకపోతే తక్షణమే ప్రతిపాదనలు పంపి నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు మరింత మెరుగుపడేలా పర్యవేక్షణ కొరకు మండల స్థాయి అధికారులతో కమిటీలు వేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వినియోగంపై ప్రత్యేక డ్రైవ్

అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు కలిగి ఉండాలని, వాటిని శుభ్రం గా ఉంచుకుంటూ వినియోగించుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరుగుదొడ్ల వినియోగాన్ని ప్రోత్సహించడానికి కమ్యూనిటీలో డ్రైవ్‌ను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని హరిత అంబాసిడర్‌లను సన్మానించారు. అనంతరం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సుల రిపేర్, రిస్టోర్‌ల పై దష్టి సారించాలన్నారు. ముఖ్యంగా స్కూల్స్, వసతిగహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని మరుగుదొడ్ల నిర్వహణపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ఏవైనా మరమ్మతులు చేపట్టాల్సి వుంటే నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కమ్యూనిటి మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ బాల శంకర రావు మాట్లాడుతూ, "మా టాయిలెట్ మా గౌరవం" (హమారా శాచలే హమారా సమ్మాన్) నినాదంతో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఒ బి.చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి జి.వెంకట నాయుడు, డ్వామా పీడీ కె.జోసఫ్ కుమార్, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

మహాధర్నాకు ప్రజాసంఘాల మద్దతు

కార్యక్రమ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. మంగళవారం సాయంత్రం మంచి పుస్తకం షాపు వద్ద కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగ స్ఫూర్తికి, రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా ప్రజల ప్రాథమిక హక్కులు పౌరుల స్వేచ్ఛ స్వాతంత్రాలకు ఫెడరల్ స్ఫూర్తికి లౌకికత్వానికి హాని కలిగిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకతీతంగా 26న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నాలో పాల్గొనాలని కోరారు.

సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ అత్యధిక ప్రజానీకం వ్యవసాయదారుల, కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా గత సంవత్సర కాలంగా ఉద్యమాల కొనసాగించి ప్రభుత్వం ముందు ఉంచిన ఏ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించలేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 26 రాజ్యాంగ దినోత్సవం రోజున దేశవ్యాప్తంగా 500 జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నాలు నిర్వహించాలని పిలుపు ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు గ్రామీణ పట్టణ పేదలు, మహిళలు, అట్టడుగు వర్గాల ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎం జార్జి, ఐ ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి, ప్రజాస్వామికవాదులు ఆవుల సుబ్రహ్మణ్యం, లింగా వెంకటేశ్వర్లు, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మస్తాన్‌రావు, రచయిత పిన్నికి శ్రీనివాస్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరువది సుబ్బారావు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, గిరిజన సంఘం నాయకులు డాక్టర్ శ్రీనివాసులు, యాదవ సంఘం నాయకులు అప్పారావు, న్యాయవాది పరిటాల వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు